


# రాజధాని నిర్మాణం..రాష్ట్రానికి నవోదయం

## నిన్నటి విధ్వంసం నుంచి రేపటి వికాసం వైపు అమరావతి



ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిని గత పాలకులు కుట్రతో విధ్వంసం చేశారు. అమరావతి పునర్నిర్మాణ పనులకు తిరిగి ప్రధాని మోదీతోనే ప్రారంభోత్సవం చేయించి విధ్వంస పాలకులకు గట్టిగా జవాబు చెబుతున్నాం. అమరావతి ఆంధ్రులందరి కలల రాజధాని. రాష్ట్రం మొత్తానికి సంపద సృష్టి కేంద్రంగా, ఉపాధి కల్పనలో కల్పతరువులా విరాజిల్లుతుంది. ఆమరావతి ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం.

*- సీఎం చంద్రబాబు*

2

- రాష్ట్రంలోని ప్రతి పౌరుడు గర్వపడేలా ప్రజా రాజధాని
- ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభోత్సవం
- విధ్వంసకారులకు గట్టి సమాధానం చెబుతున్నాం
- ప్రధాని సభ గ్రాండ్ సక్సెస్ చేయాలి
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
- మంత్రులు అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతిలో..

## ప్రధాని పర్యటన సాగేది ఇలా..

**అమరావతి (చైతన్యరథం):** ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్ ఖరారయింది. మే 2న మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.30కి అమరావతిలోని హెలిప్యాడ్‌కు చేరతారు. హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు 1.2 కిలోమీటర్లు.. 15 నిమిషాల పాటు రోడ్డు షో ఉంటుంది. మధ్యాహ్నం 3.45కు అమరావతి పెవిలియన్‌ను మోదీ సందర్శిస్తారు. రూ.లక్ష కోట్ల అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించి, అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. సాయంత్రం 5.20కి తిరిగి ఢిల్లీకి బయల్దేరతారు.



## మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

### రూ.7లక్షల సొంత నిధులతో చర్చికి గ్రానైట్

- చినకాకానిలోని పునీత జోసెఫ్ చర్చికి అందజేత
- చర్చి ఫాదర్, సంఘ పెద్దల కృతజ్ఞతలు

2



సింహాచలం అప్పన్న చందనోత్సవానికి..

## పకడ్బందీగా ఏర్పాట్లు



- రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా
- సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యత
- హోంమంత్రి అనిత వెల్లడి

3

మత్స్యకారుల అభివృద్ధే

## సీఎం చంద్రబాబు లక్ష్యం

- చేపలవేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం రెట్టింపు
- రూ.259 కోట్లతో 1,29,178 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి
- టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే మత్స్యకారులకు లబ్ధి
- రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

4



### ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- మంత్రి టీజీ భరత్ స్పష్టీకరణ 3

### పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 3

### వైద్య కళాశాలల ప్రక్షాళన

- ఆరుగురు కొత్త ప్రిన్సిపాళ్ల నియామకం
- ఐదు బోధనాసుపత్రులకు కొత్త సూపరింటెండెంట్లు

4

## గంగపుత్రుల సంక్షేమమే ధ్యేయం



- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- వేట నిషేధ భృతి రూ.20 వేలకు పెంపు
- రాష్ట్ర మంత్రి వాసంశెట్టి

3



3

## అర్హులందరికీ ఉపాధి హామీ పనులు

- కూటమి పాలనలో డ్వాక్రా మహిళలకు మంచి రోజులు
- అధికారులతో సమీక్షలో మంత్రి డోలా

పాకిస్థాన్ దుశ్చర్యలకు

## దీటైన జవాబు చెప్పాలి

4

- కూటమి నేతల ఉద్ఘాటన
- ప్రధాని మోదీ సమర్థ నాయకత్వంలో భారత వికాసం
- వ్యాసాల సంకలనం సత్యకాలమ్-2ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ఆరేళ్లపాటు సమకాలీన పరిస్థితులపై వ్యాసాలు రాసిన మంత్రి సత్యకుమార్‌కు ప్రశంసలు



చైతన్యరథం

# రాజధాని నిర్మాణం.. రాష్ట్రానికి నవోదయం

## నిన్నటి విధ్వంసం నుంచి రేపటి వికాసం వైపు అమరావతి



- రాష్ట్రంలోని ప్రతి పౌరుడు గర్వపడేలా ప్రజా రాజధాని
- ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభోత్సవం
- విధ్వంసకారులకు గట్టి సమాధానం చెబుతున్నాం
- ప్రధాని సభ గ్రాండ్ సక్సెస్ చేయాలి
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
- మంత్రులు అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభోత్సవానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. మే 2వ తేదీన జరిగే ప్రధాని సభ ఏర్పాట్లపై ఉండవల్లి నివాసంలో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆదివారం ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పనులు మళ్లీ ప్రారంభం అవుతున్నాయని... ఆ రోజు రాష్ట్ర చరిత్రలో గొప్ప మలుపు కానుందని సీఎం చంద్రబాబు అన్నారు. నిన్నటి విధ్వంసం నుంచి రేపటి వికాసం వైపు రాష్ట్ర రాజధాని ప్రయాణం సాగనుందన్నారు. గత ప్రభుత్వం అమరావతిని దెబ్బతీయాలని అనేక కుట్రలు, దాడులు చేసిందని... అయితే అన్ని ప్రాంతాల, అన్ని వర్గాల ప్రజల అభిలాష మేర ప్రారంభమైన అమరావతి అనేక సవాళ్లను, కష్టాలను ఎదుర్కొని నిలబడిందని సీఎం చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో... గత ప్రభుత్వ కారణంగా తలెత్తిన సవాళ్లను పరిష్కరించి, నిలిచిపోయిన పనులను మళ్లీ పట్టాలెక్కిస్తున్నామన్నారు. ప్రధాని మోదీ స్వయంగా శంకుస్థాపన చేసిన రాజధానిని గత ప్రభుత్వం విధ్వంసం చేసిందని.. నేడు మళ్లీ అదే ప్రధాని చేతుల మీదుగా పనులు తిరిగి ప్రారంభించి...ఒక అద్భుత రాజధానిని నిర్మించి... విధ్వంసకారులకు గట్టి సమాధానం చెబుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. అమరావతి అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవం, ఆకాంక్ష, సెంటిమెంట్ అని... దీన్ని ఎవరూ దెబ్బతీయలేరన్నారు. అమరావతి సంపద సృష్టి కేంద్రంగా, అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాంతంగా మారుతుందన్నారు. ప్రజా రాజధాని, ఆంధ్రుల స్వప్నాన్ని కుట్రలకు, కుతంత్రాలతో ఎవరూ చెరిపి వేయలేరని చాటి చెప్పేందుకే... మళ్లీ దేశం అంతా గుర్తించేలా రాజధాని పనులను స్వయంగా ప్రధాని చేతుల మీదుగా పున:ప్రారంభిస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా, వేడుకగా నిర్వహించాలని... రాష్ట్రంలోని ప్రతి పౌరుడు 'నాది ఆంధ్రప్రదేశ్... నా రాజధాని అమరావతి' అని చెప్పుకునేలా అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రధాని కూడా రాజధాని నిర్మాణంపై ఆసక్తితో ఉన్నారని... మొన్న జరిగిన ఢిల్లీ భేటీలో పలు సూచనలు చేశారని సీఎం గుర్తు చేశారు.

### ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు

ఈ సందర్భంగా ప్రజెంటేషన్ ద్వారా అధికారులు 2వ తేదీ కార్యక్రమ నిర్వహణ క్రమాన్ని, ఏర్పాట్లను వివరించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చూడాలని సీఎం సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా దూరప్రాంతాల నుంచి సభకు వచ్చే వారికి తాగునీరు, ఆహారం అందించాలన్నారు. భద్రతా పరంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని... ఇదే సమయంలో సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా వేదిక వద్దకు చేరుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా రాజధాని గ్రామాల ప్రజలకు ఈ కార్యక్రమంలో ఎక్కువ భాగస్వామ్యం ఉంటుందని... వారంతా సభకు రావాలని భావిస్తారని సీఎం అన్నారు. రవాణా సహా ఇతర అంశాల్లో అధికారులు ఎప్పటికప్పుడు తగు సూచనలు, ప్రకటనలు చేసి ఎవరికీ అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, నారాయణ, కొల్లు రవీంద్ర, మనోహర్, సత్యకుమార్ హాజరయ్యారు. డీజీపీతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

## - రూ.7లక్షల సొంత నిధులతో చర్చికి గ్రానైట్



- చినకాకానిలోని పునీత జోసెఫ్ చర్చికి అందజేత
- చర్చి ఫాదర్, సంఘ పెద్దల కృతజ్ఞతలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి మండలం చినకాకానిలో నూతనంగా నిర్మిస్తున్న పునీత జోసెఫ్ చర్చికి రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో గ్రానైట్ అందజేశారు. చర్చి నిర్మాణానికి గ్రానైట్ అందించాలని స్థానిక నాయకుల ద్వారా నిర్వాహకులు, సంఘ పెద్దలు కోరగా మంత్రి లోకేష్ స్పందించారు. చర్చి ఫ్లోరింగ్‌కు అవసరమైన రూ.7 లక్షల విలువ చేసే గ్రానైట్‌ను తన సొంత నిధులతో కొనుగోలు చేయించి ఆదివారం స్థానిక నాయకుల ద్వారా చర్చి నిర్వాహకులకు అందజేయించారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు, సంఘ పెద్దలు మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. చర్చి ఫాదర్ చిన్నప్పరెడ్డి మాట్లాడుతూ మంత్రి లోకేష్ ఎన్నికలకు ముందే చర్చి నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇచ్చారని, ఆ మాట ప్రకారమే గ్రానైట్ అందజేసి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, యేసుప్రభు కృపతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుమ్మా హరిబాబు, ఉపాధ్యక్షుడు పలగాని వెంకట నాగబాబు, పొన్నెకంటి సాంబశివరావు, నక్కా సాంబశివరావు, చాగర్లమూడి నరేంద్ర, ఆకురాత్రి సాంబశివరావు, పలగాని గంగాధర్ రావు, బొర్రా కిరణ్ కుమార్, కుక్కమళ్ళ శ్రీనివాసరావు, మల్లవరపు కోటేశ్వరావు, మల్లవరపు చినబాబు, ఈపూరు మరియు దాసు, కొప్పాకల ఓంకార్, కటారి జోజి, పత్తిపాటి బాలయేసు, ఎండూరు సత్యనారాయణ, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## సింహాచలం అప్పన్న చందనోత్సవానికి..

# పకడ్బందీగా ఏర్పాట్లు

### సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యత : హోంమంత్రి అనిత వెల్లడి



విశాఖపట్నం (చైతన్యరథం): సింహాచలంలో కొలువు తీరిన శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆదివారం సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం చందనోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లును ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. అనంత రం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ఈ నెల 30న స్వామి వారం చందనోత్సవం నేపథ్యంలో సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. శ్రీ వరహా లక్ష్మి నరసింహాస్వామి వారిని భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. అంతరాలయ దర్శనాలు ఉదయం ఆరు గంటలతో ముగిస్తాయని స్పష్టం చేశారు. సింహాచలం పరిసర ప్రాంత్రాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసు కొంటున్నామని చెప్పారు. ఇక భక్తుల కోసం పెద్ద సంఖ్యలో బస్సులను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ చందనోత్సవం సందర్భంగా సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా.. వివిధ శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో దేవస్థానం ఉన్నతాధికారులు ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఐదుగురు మంత్రుల బృందం ఈ చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షించారని మంత్రి అనిత గుర్తు చేశారు. ఈ ఏడాది స్వామి వారి చందనోత్సవానికి సుమారు రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో ఇటీవల వివిధ ఆలయాల్లో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు.

అంతకు ముందు స్వామి వారిని దర్శించుకునేందుకు సింహాచలం దేవాలయానికి వచ్చిన హోం మంత్రి అనితకు ఆలయ మర్యాదలతో అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆమె కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత పండితులు ఆమెకు వేద ఆశీర్వచనం చేశారు. మంత్రి అనితకు స్వామి వారి చిత్ర పటాన్ని, ప్రసాదాన్ని ఆమెకు ఆలయ అధికారులు అందజేశారు.

ఈ నెల 30వ తేదీన సింహాచలంలో అప్పన్న చందనోత్సవం జరగనుంది. ఏడాది పొడవునా చందనరూపుడై ఉండే శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆ ఒక్కరోజే భక్తులకు నిజరూప దర్శనమిస్తారు. అందుకోసం రాష్ట్రం నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి సైతం భారీగా భక్తులు తరలివస్తారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను హోం మంత్రి అనిత సమీక్షించారు.

## గంగపుత్రుల సంక్షేమమే ధ్యేయం

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**

**- వేట నిషేధ భృతి రూ.20 వేలకు పెంపు హర్షణీయం**

**- రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): గంగ పుత్రులకు ఇచ్చిన ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటూ వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భృతిని రూ.10 వేల నుండి 20 వేలకు పెంచుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ముదావహమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఏటా ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు అంటే 61 రోజులపాటు ఉండే చేపలవేట నిషేధ కాలంలో మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా ఇంటికే పరిమితం కావలసి ఉంటుందని, ఆ సమయంలో మత్స్యకారుల జీవనం కోసం, వారి కుటుంబాలకు ఇచ్చే భృతిని రెట్టింపు చేస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తోందన్నారు. అంతేకాకుండా, మత్స్యకారులకు నేరుగా వారి ఖాతాల్లో రూ.20 వేలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.259 కోట్లు జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా శ్రీకాకుళం జిల్లలో చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అలాగే 2014-19 మధ్య కాలంలో మత్స్యకారులకు వలలు, పడవలు, ఐస్ బాక్సులు రాయితీలపై ఇచ్చామని పేర్కొన్నారు. చేపల వేట సమయంలో మత్స్యకారులు మరణిస్తే రూ.10 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నామని, వేటకు వెళ్ళే మరపడవలకు 3 వేల లీటర్ల వరకు ( మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున ) లీటర్ కు 9రూపాయల చొప్పున డీజల్ రాయితీ ఇస్తున్నారన్నారు. మత్స్యకారులు ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలో ఇలాంటి ప్రభుత్వ చర్యల వలన వారు ఆర్థికంగా నిలదొక్కకుంటారని మంత్రి సుభాష్ అన్నారు. గత ప్రభుత్వం కంటే మిన్నగా మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

**- మంత్రి టీజీ భరత్ స్పష్టీకరణ**



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. ఎన్నికల హామీ మేరకు మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించి వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచి పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని తమ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పుకున్నారు.. ఆ పథకం ద్వారా ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా అని మంత్రి ప్రశ్నించారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని.. కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ మారిందని తెలిపారు. 2014-2019మధ్య మత్స్య కారుల సంక్షేమం కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.788 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఆదివారం ఒక ప్రకటనలో మంత్రి భరత్ తెలిపారు.

## బర్లీ పొగాకు రైతులను ఆదుకోండి

**- మంత్రి డోలాకి సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘం నాయకుల వినతి**



ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘం ప్రతినిధులు కోరారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి వారు వినతి పత్రం అందజేశారు. గతేడాది బర్లీ పొగాకుకు మంచి ధర ఉండడంతో ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున బర్లీ పొగాకు సాగు చేశారని కానీ ప్రస్తుతం ధరలు తక్కువగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బర్లీ పొగాకు రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని మంత్రి డోలా తెలిపారు.

## అర్హులందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి



**- కూటమి పాలనలో డ్వాక్రా మహిళలకు మంచి రోజులు**

**- అధికారులతో సమీక్షలో మంత్రి డోలా**

ప్రకాశం / తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): అర్హులైన ప్రతి ఒక్కరికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని ఉపాధి హామీ అధికారులు, సిబ్బందిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో నరేగా, డ్వాక్రా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు, చేపడుతున్న పనులు, తదితర అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ,నిబంధనల ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పని దినాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కువ ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉన్న పనులపై దృష్టి సారించాలని, ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద రైతులకు పంపిణీ చేసే మొక్కల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం నిబంధనలను పాటిస్తూ పనులు చేపట్టాలని, లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం తగదన్నారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు కూడా త్వరలో చెల్లిస్తామని మంత్రి డోలా తెలిపారు.

ఈ సందర్భంగా డ్వాక్రా అధికారులతో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీపం పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేశామన్నారు. డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వంచర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.



## పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

సంబేపల్లి (చైతన్యరథం): పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం, నాగిరెడ్డిగారిపల్లెలో 27.60 లక్షలతో నిర్మించిన మినీ గోకులాలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాడి రైతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రతి గ్రామానికి మినీ గోకులాలు మంజూరు చేసిందన్నారు. సంబేపల్లి మండలంలోని నాగిరెడ్డిగారిపల్లెకు 12 మినీ గోకులాలు మంజూరు చేసి పూర్తి చేశామన్నారు. ఒక్కొక్క మినీ గోకులాన్ని రూ.2.30 లక్షల వ్యయంతో నిర్మించామన్నారు. పాడి రైతుల పశువులు ఎండ, వాన బారిన పడకుండా మినీ గోకులాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పాడి రైతులందరూ ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం నారాయణరెడ్డి గారిపల్లెలో నిర్మించిన సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిని నారాయణరెడ్డిగారిపల్లె గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ దుశ్చర్యలకు దీటైన జవాబు చెప్పాలి

- కూటమి నేతల ఉద్ఘాటన
- ప్రధాని మోదీ సమర్థ నాయకత్వంలో భారత వికాసం
- వ్యాసాల సంకలనం సత్యకాలమ్-2ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ఆరేళ్లపాటు సమకాలీన పరిస్థితులపై వ్యాసాలు రాసిన మంత్రి సత్యకుమార్‌కు ప్రశంసలు

విజయవాడ (చైతన్యరథం): ఈనెల 22న జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి దీటైన జవాబివ్వాలని ఎన్డీయే కూటమి నేతలు ఉద్ఘాటించారు. 2016లో ఇదే రీతిన యూరీ ప్రాంతంలోనూ, 2019లో పుల్వామా ప్రాంతంలో జరిగిన దాడులకు ప్రతీకారంగా ప్రభావవంతమైన సర్జికల్ దాడులతో భారత్ జవాబిచ్చిందని, అంతకంటే పదునైన ప్రతీకార చర్యల్ని ఈసారి చేపడతామని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, తెదేపా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. 26 మంది అమాయకుల మృతికి కారణమైన పాకిస్థాన్ భారీ మూల్యాన్ని చెల్లించుకుంటుందన్నారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో 2014 నుంచి ఆవిష్కారమవుతున్న నవ భారతంపై 2019 నుంచి ఆరేళ్లపాటు ప్రతి వారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో భాజపా జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ రాసిన వ్యాసాల రెండవ సంకలనాన్ని ఆదివారం నాడు విడుదల చేసిన సందర్భంగా కూటమి నాయకులు పాకిస్థాన్‌పై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

దేశాన్ని ఎంతో దార్శనికతతో, నిబద్ధతతో, సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలను కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తిప్పికొట్టారు. దేశంలో 19 నెలల పాటు ఎమెర్జెన్సీని విధించి ప్రజాస్వామ్యాన్ని హరించిన కాంగ్రెస్‌కు మోదీని నియంతగా పేర్కొనే అర్హత ఏ మాత్రం లేదని ఆయన అన్నారు. గత 11 ఏళ్ల పాలనలో మోదీ ప్రభుత్వంపై ఒక్క అవినీతి ఆరోపణ లేదని, దీనికి భిన్నంగా కాంగ్రెస్ పాలన చరిత్ర మొత్తం అవినీతి దుర్గంధంలో



కూరుకుపోయిందని కేంద్ర మంత్రి విమర్శించారు.

**మోదీ పాలన విశిష్టతను ప్రజలకు వివరించడం నా బాధ్యత: మంత్రి సత్యకుమార్ యాదవ్**

ప్రధాని మోదీ నాయకత్వంలో 2014 నుంచి ఆవిష్కారమవుతున్న నవ భారతం వివిధ కోణాల్ని ప్రజలకు వివరించడానికి 2019 నుంచి వ్యాసాలు రాసానని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. దేశ సమగ్ర ప్రగతి కోసం, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి మోదీ ప్రభుత్వం చేపట్టిన పలు చర్యల్ని ఆయన సోదాహరణంగా తెలిపారు. 12 కోట్ల మరుగు దొడ్ల నిర్మాణం, పేదలకు 4 కోట్ల ఇళ్ల నిర్మాణం, అతి తక్కువ కాలంలో 12 కోట్ల ఇళ్లకు రక్షిత మంచినీటి కుళాయిల ఏర్పాటు, స్వయం ఉపాధికి 3 లక్షల కోట్ల రూపాయలకు పైగా రుణాల మంజూరు వంటివి మోదీ సంకల్పానికి నిదర్శనమని మంత్రి అన్నారు. ప్రధాని మోదీ సమర్థ పాలనలో దేశం అభివృద్ధిలో ముందుకు పోతుంటే జీర్ణించుకోలేని కాంగ్రెస్ తప్పుడు విమర్శలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ సుదీర్ఘ పాలనలో వివిధ రాష్ట్రాల్లో అనేక పర్యాయాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన విషయాన్ని దేశ ప్రజలు మర్చిపోలేదన్నారు. నేడు భారత్.. పటిష్టమైన దేశీయ, విదేశీ విధానాలతో మోదీ నాయకత్వంలో ప్రపంచ శక్తిగా ఎదిగిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి పలు రకాలుగా సాయాన్ని అందిస్తోందని మంత్రి చెప్పారు.

**చీకటి నుంచి వెలుగు వైపు: మంత్రి నాదెండ్ల మనోహర్**

2019-24 మధ్య కాలంలో విధ్వంసకర పాలనతో అన్ని రంగాల్లో అంధకారంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని తిరిగి వెలుగువైపు నడిపించడానికి కూటమి ప్రభుత్వం సర్వ ప్రయత్నాలూ చేస్తోందని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు, పారదర్శక విధానాలు, సమర్థవంతమైన పాలనకు ప్రధాని మోదీ ప్రతీక అని, భాజపా నాయకులు ఎంతో నిబద్ధతతో జీవిస్తారని ఆయన అన్నారు. ఎన్ని సమస్యలవైనా ఎదుర్కొని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

**రాష్ట్రానికి మోదీ రాక- ప్రజల ఆశల సాకారానికి ప్రతీక: పల్లా**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సమర్థ నాయకత్వం, ప్రజా రంజక పాలనను అందిస్తోందని తెదేపా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గత ప్రభుత్వం మద్యం అక్రమాల వంటి పలు కుంభకోణాలకు పాల్పడి రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేసిందని, ఈ పరిస్థితి నుంచి బయటపడడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర వికాసానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తున్న నేపథ్యంలో అమరావతి ప్రాంతంలో వేలాది కోట్ల రూపాయల ప్రాజెక్టులకు పునాది వేయడానికి మే 2న ప్రధాని రాక రాష్ట్ర ప్రజల ఆశయాల సాకారానికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు.

**మంత్రి సత్యకుమార్‌కు ప్రశంసలు**

ఆరేళ్ల సుదీర్ఘ కాలం పాటు దేశ సమకాలీన, సామాజిక, రాజకీయ, ఆర్థిక, అంతర్జాతీయ విషయాలపై పలు కోణాల్లో విశ్లేషణాత్మకమైన వ్యాసాల్ని రాసినందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కూటమి నేతలు ప్రశంసించారు. ఒక రాజకీయ నేత ప్రతి వారం ఆరేళ్ల పాటు ఆ రీతిన ప్రజా ప్రయోజనం కోసం రచనలు చేయడం ఇదే మొదటిసారి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు ఇతర నేతలు అభినందించారు

## మత్స్యకారుల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం

- చేపలవేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం రెట్టింపు
- రూ.259 కోట్లతో 1,29,178 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి
- టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే మత్స్యకారులకు లబ్ధి
- రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ, మరో ఎన్నికల హామీని సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చారని, మత్స్యకారులను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఆది నుంచి టీడీపీ హయాంలోనే మత్స్యకారులకు మేలు జరుగుతోందన్నారు. గతంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించే వారన్నారు. మత్స్యకారుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... గత ఎన్నికల ముందు చేపల వేట నిషేధ సయమంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేలను రెట్టింపు చేసి రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున రూ.259 కోట్లను అందజేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.

**మా ప్రభుత్వ హయాంలోనే మత్స్యకారులకు లబ్ధి**

చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిన ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత గుర్తు చేశారు. 2014లో తొలిసారిగా మత్స్యకారులకు ఆర్థిక సాయం అందించారన్నారు. 2014-19 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం ఆనాటి చంద్రబాబునాయుడి ప్రభుత్వం రూ.788 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఆ నిధులతో పాటు వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా అందజేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నామన్నారు. ప్రమాదవశాత్తు మత్స్యకారులు చేపల వేట సమయంలో ప్రాణాలు కోల్పోతే బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామన్నారు. చేపల వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల అభివృద్ధికి ఎన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2019-24 మధ్య జగన్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించిందన్నారు. ఫిష్ ఆంధ్ర అంటూ రూ.300 కోట్లు ఖర్చు చేసినా, ఒక్క మత్స్యకారుని కుటుంబానికి కూడా ఎటువంటి మేలు జరగలేదని మంత్రి సవిత మండిపడ్డారు.

**చేపల ఎగుమతుల్లో మనమే టాప్**

చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రమే ముందు వరుసలో ఉందని మంత్రి సవిత వెల్లడించారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29 శాతం ఏపీ నుంచే ఉంటోందన్నారు. మత్స్య సంపద ఎగుమతుల్లో 32 శాతం ఏపీ నుంచే జరుగుతోందన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. చేపలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు పిల్లల మెదడు చురుగ్గా పనిచేస్తుందని ఆదివారం ఒక ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

## వైద్య కళాశాలల ప్రక్షాళన

**ఆరుగురు కొత్త ప్రిన్సిపాళ్ల నియామకం - ఐదు బోధనాసుపత్రులకు కొత్త సూపరింటెండెంట్లు**

అమరావతి (చైతన్యరథం): వైద్య కళాశాలల ప్రక్షాళన దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాస్పత్రుల్లో నియామకాలు చేపడుతోంది. కళాశాలలకు కొత్త ప్రిన్సిపాళ్లు, ఆసుపత్రులకు సూపరింటెండెంట్ల నియామకానికి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. దీంతో ఆరు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కొత్త ప్రిన్సిపాళ్లను నియమించడంతో పాటు ఐదు బోధనాస్పత్రులకు కొత్త సూపరింటెండెంట్లను నియమిస్తూ వైద్య, ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఆదేశాల్లో భాగంగా ముగ్గురు ప్రిన్సిపాళ్లు, ఒక సూపరింటెండెంట్‌ను బదిలీ చేయడంతో పాటు ఖాళీల్లో ముగ్గురు కొత్త ప్రిన్సిపాళ్లు, ఐదుగురు కొత్త సూపరింటెండెంట్‌లను వైద్య, ఆరోగ్య శాఖ నియమించింది. వివరాలిలా ఉన్నాయి.

**కొత్త ప్రిన్సిపాళ్లు**

1. ప్రొఫెసర్ (ఓబిజి)గా వ్యవహరిస్తూ ప్రస్తుతం తాత్కాలిక ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె.వి.ఎస్.ఎం.సంధ్యా దేవి.. ఖాళీగా ఉన్న విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు.
2. కాకినాడ ప్రభుత్వ వైద్య కళాశాలకు వైస్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ (అనస్థీషియా) డాక్టర్ ఎ.విష్ణు వర్ధన్‌ను ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఇప్పటి వరకూ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ డి.ఎస్.వి. నరసింహం ఇన్చార్జి హోదాలో డీఎంగా కొనసాగుతారు
3. రాజమహేంద్రవరంలోని జీఎంసిలో ప్రొఫెసర్ (బయో-కెమిస్ట్రీ)గా పనిచేస్తున్న డాక్టర్ జి.రాజేశ్వరి నెల్లూరులోని జీఎంసి ప్రిన్సిపాల్‌గా నియమించారు

**కొత్త సూపరింటెండెంట్లు**

1. విశాఖపట్నంలోని ఎఎంసి, ప్రొఫెసర్ (ఎండోక్రినాలజీ) గా పనిచేస్తున్న డాక్టర్ కె.ఎ.వి.సుబ్రమణ్యంను ఒంగోలులోని జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా నియమించారు
2. విశాఖపట్నంలోని ఎఎంసిలో ప్రొఫెసర్ (ఒ.బిజి) గా పనిచేస్తున్న డాక్టర్ సి.అమూల్యను శ్రీకాకుళంలోని జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా నియమించారు
3. విజయవాడలోని జీజీహెచ్‌లో తాత్కాలిక సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎ.వి.రావుకు ఈ పదవికి సంబంధించి రెగ్యులర్ బాధ్యతలను అప్పగించారు.
4. శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ (అనస్థీషియా)గా పనిచేస్తున్న డాక్టర్ జె.రాధను తిరుపతిలోని ఎస్వీఆర్ఆర్జీహెచ్ సూపరింటెండెంట్‌గా నియమించారు
5. విశాఖపట్నంలోని ఎఎంసిలో ప్రొఫెసర్ (జనరల్ సర్జరీ)గా పనిచేస్తున్న డాక్టర్ వి.మన్మధరావును జీజీహెచ్‌లో సూపరింటెండెంట్‌గా నియమించారు

కాగా ఇటీవల మచిలీపట్నంలో ఎడిఎంఇ స్థాయికి పదోన్నతి కోసం సిఫారసు చేసిన జాబితాలోని 12 మందిలో ఐదుగురు పదోన్నతి పొందేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. ఈ ధోరణిపై ఆందోళన వ్యక్తం చేసిన ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**బదిలీలు**

1. కాకినాడలోని జీఎంసి ప్రిన్సిపాల్, డిఎంఇగా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ డి.వి.ఎస్.ఎల్. నరసింహం ఇన్చార్జి డిఎంగా కొనసాగుతారు
2. కడపలోని జీఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సురేఖ.. నంద్యాల జీఎంసికి బదిలీ అయ్యారు.
3. ఒంగోలులోని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. జమున కడపలోని జీఎంసి ప్రిన్సిపాల్‌గా బదిలీ అయ్యారు.
4. తిరుపతిలోని ఎస్వీఆర్ఆర్జీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. రవి ప్రభు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు

పనితీరు సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని పదోన్నతిపై కొత్త పోస్టింగ్‌లు ఇచ్చారు. అదే విధంగా ఆరోగ్య సమస్యలు, ఇతర అంశాల ఆధారంగా అందిన అభ్యర్థనల్ని పరిశీలించిన మీదట ఈ బదిలీలను చేపట్టారు.

# సూపర్ స్పీడ్‌లో కూటమి పాలన

లక్కవరపుకోట, (చైతన్యరథం): : రాష్ట్రంలో సంక్షేమ పాలన సూపర్ స్పీడ్‌లో దూసుకుపోతోందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల హామీలు ఒకొక్కటి నెరవేరుస్తూ ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటోందన్నారు. పింఛన్ల పెంపు నుంచి అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం వరకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కొత్తగా మరో పథకానికి శ్రీకారం



**సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం**

**ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20,000 అందజేత**

**1,29,178 కుటుంబాలకు రూ. 258 కోట్ల లబ్ది**

**మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**

చుడుతోందని, మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునేలా 'మత్స్యకారుల సేవలో...' పేరుతో సాయం అందించనుందని అన్నారు. జూన్ 14 వరకు 61 రోజుల పాటు సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకూడదని ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ. 20,000 ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నిన్న శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'మత్స్యకారుల సేవలో...' పథకాన్ని ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, సర్పంచ్ గనివాడ సన్యాసినాయుడు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో నెల్లూరు సిటీ లోని 44 డివిజన్‌లో హ్యాండ్ ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణ ప్రక్రియ చేపట్టారు.





వీడీసీప ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి

# మత్స్యకారులకు అండగా టీడీపీ

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



భీమిలి, (చైతన్యరథం): సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారుల ఉపాధికి భరోసా కల్పించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ఆయా కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి, రూ. 10 వేలుగా ఉన్న వేట నిషేధ కాల భృతిని రెట్టింపు.. అంటే రూ. 20 వేలకు పెంచిన కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం పట్ల నిబద్ధతను నిరూపించుకుందన్నారు. 1,29,178 కుటుంబాలకు రూ. 259 కోట్లు లబ్ధి చేకూరుస్తోంది. వాస్తవానికి మత్స్యకారుల బాగు కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఈ భృతిని ప్రవేశపెట్టి, 2014-19 మధ్య రూ. 788 కోట్లు ఖర్చు చేసిందన్నారు. 68,396 మందికి పెన్షన్లు.. చేపల వేటకు వెళ్లే బోటులకు డీజిల్ పై రూ. 9 సబ్సిడీ.. సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియా.. అందిస్తున్నాం. ఫిష్ ఆంధ్రా పేరుతో రూ. 300 కోట్లు దుర్వినియోగం చేసిన. వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని గాలికి వదిలేసింది. మా ప్రభుత్వం వారికి అండగా నిలబడుతుందన్నారు.



మత్స్యకారులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ప్రతిమత్యకారుడకు లబ్ధి చేకూరేలా 20,000 అందించి మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే వనమాది ద్వారాకృతజ్ఞతలు తెలిపిన బోటు ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు



# మత్స్యకారుల మారాజు చంద్రబాబుకు క్షీరాభిషేకం

ఎలమంచిలి, (చైతన్యరథం): నియోజకవర్గంలో రాష్ట్రంలోనే అతిపెద్ద మృత్యుకార గ్రామమైన అచ్చుతాపురం మండలం పూడిమడక గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మెరుగు బాపు నాయుడు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణకు పాలాభిషేకం నిర్వహించి, సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ



నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మాట మృత్యుకారులకు వేట నిషేధం సమయంలో 20వేల రూపాయల సాయం విడుదల చేసి, 1,29,178 మృత్యుకార కుటుంబాలకు 259 కోట్ల లబ్ధి చేకూర్చాలని, మృత్యుకార సేవలో పథకాన్ని ప్రారంభించిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు మృత్యుకార గ్రామాలకు గ్రామాలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డాయని నేతలు తెలిపారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మృత్యుకారు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించారని, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మృత్యుకారులకు ఆర్థిక సాయాన్ని 10,000 నుండి 20వేలకు పెంచారని, ప్రజలే అందరి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని పేర్కొన్నారు. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో 300 కోట్లు ఖర్చు పెట్టి, ఒక్క మృత్యుకార కుటుంబం నైనా బాగుపెట్టారా అని, నిలదీశారు. 2024లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వ వేట నిషేధ సమయంలో మృత్యుకార కుటుంబాలకు భృతి ప్రవేశపెట్టిందన్నారు. 2014-19 మధ్య మృత్యుకార సంక్షేమం కోసం 788 కుట్లు ఖర్చు పెట్టారన్నారు. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు కూడా అదనంగా ఇచ్చారని, రాష్ట్రంలో 68,396 మంది మృత్యుకారలకు నెలలో పింఛన్లు అందిస్తున్నామని,మృత్యుకారల చేపల వేట సమయంలో మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లిస్తున్నామన్నారు. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్ పై 9రూపాయల సబ్సిడీ ఇస్తున్నామని, చేపల ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో 55 ముత్యకార గ్రామాలు ఉన్నాయన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే మృత్యు సంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే యుగమతి అవుతుందని, మృత్యు ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని, చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలన్నారు. మనుషుల్లో తెలివితేటలు, పిల్లలు మెదడు చురుకుగా పని చేయాలంటే చేపల తినాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు వెంకటరావు, యూనిట్ ఇంచార్జ్ ఎరిపిల్లి చిట్టిబాబు,రాంబిల్లి తెలుగు యువత అధ్యక్షులు ఎరిపిల్లి అజయ్, నియోజవర్గ ఐటీడీపీ ఇన్చార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు,మాజీ వార్డ్ మెంబర్ ధోని నూకరాజు, చోడిపల్లి అప్పారావు (జపాన్), ఎరిపల్లి కోదండరావు, మేరుగు మహేష్, కొవిరి బంగారయ్య, యజ్జల శ్రీరామ్, చెల్లూరు ఆనంద్, సత్యనారాయణ, ధనరాజ్, చోడిపల్లి మహేష్, ధోని ఎర్రయ్య, ధోనీ, కాసుబాబు, శివ కోదండరావు, కిరణ్, కాశీ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ తిరిగింది

## కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ, (చైతన్యరథం):ఎన్నికల్లో మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ. 20,000 ఆర్థిక సాయం అందించి రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరేలా మత్స్యకారుల సేవలో పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించడంతో మత్స్యకారుల దశ మారిందని శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో మత్స్యకారుల సేవా పథకాన్ని ప్రారంభించడంతో బోటు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రివర్యులు నారా



చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగిందిని, దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరిందని, ఎల్లప్పుడు మత్స్యకార వర్గాల ప్రజలు టీడీపీకి అండగా నిలబడ్డాయిని, వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000 కు పెంచి అందించడం జరిగిందని, గత పాలకులు మత్స్యకారులను నమ్మించి మోసం చేశారని, ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్యకారుల సొమ్ములను దోచుకున్నారని, 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార భృతిని ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందని, తెలుగుదేశం పార్టీకి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి వెన్నుముకగా నిలిచిన మత్స్యకారులను ఆదుకోవడం కూటమి ప్రభుత్వ బాధ్యతని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంఘాని నాగేశ్వరరావు, అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, బలసాడి రంగారావు, చింతా పేర్రాజు, పినపోతు తాతారావు, మల్లాడి రాజు, చంద్రశేఖర్, కాటాడి రామకృష్ణ, తుమ్మల కొండలరావు, అరదాడి శివ, మూగు రాజు, చొడుపిల్లి సతీష్, అంగాడి దుర్గారావు, ఏరిపిల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.



# మనసున్న మారాజు ముఖ్యమంత్రి చంద్రబాబు

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట, (చైతన్యరథం): ఎన్నికల్లో హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ. 20,000 సాయం విడుదల...1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి..మత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించడంతో మత్స్యకారుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేశాలని ఎమ్మెల్యే చెప్పారు. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. మత్స్యకార గ్రామాలకు గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయన్నారు. ఆది నుంచీ వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయమన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడలేదన్నారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. లి 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చామమన్నారు. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నామన్నారు. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామన్నారు. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామన్నారు. చేపల ఎగుమతుల్లో ఏపీ టాప్ రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయన్నారు. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉందన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోంది. ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలన్నారు. మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలన్నారు.





పెదపూడి మండలం పెద్దాడలో శ్రీ వనుములమ్మ అమ్మ వారి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం కూటమి నాయకులు, పెద్దాడ గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పల్లాలమ్మను కూడా దర్శించుకున్నారు.

# నిడదవోలు నియోజకవర్గంలో టీడీపీ కమిటీల ఎన్నిక

## ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

నిడదవోలు, (చైతన్యరథం): వేలివెన్ను గ్రామంలో గల రైతు సంఘం భవనం తెలుగు దేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి కుటుంబ సాధికార సారధులు, బూత్ కమిటీలు, గ్రామ మండల కమిటీలపై నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు తగు సూచనలు చేసి ్వరగా పూర్తి చేయాలని నిడదవోలు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పట్టణ, మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువశక్తికి కూటమి ఊపిరి

## స్కిల్ ఇండియా శిక్షణా ధ్రువ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట, (చైతన్యరథం): యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు,ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కిల్ ఇండియా సౌజన్యంతో రావులపాలెం బాయ్స్ హైస్కూల్ లో నిర్వహించిన సౌర విద్యుత్ వినియోగ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్,ఎంపీ హరీష్ మదూర్ లతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు శిక్షణా ధ్రువ పత్రాలను మరియు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. వివిధ పథకాల ద్వారా యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. బండారు సంజీవ్, ఆకుల రామకృష్ణ, సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**లి కోటి యాభై ఆరు లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు**

పాలకొల్లు, (చైతన్యరథం): రాష్ట్రంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. మన రైతు మన రామానాయుడు కార్యక్రమంలో ఆదివారం పాలకొల్లు మండలం చందపర్రు, ఆగర్తిపాలెం, వెలివెల గ్రామాల్లో కోటి యాభై ఆరు లక్షలతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో మంత్రి రామానాయుడుకు రైతులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. 11 లక్షలతో చందపర్రు గ్రామ బస్ స్టాప్ దగ్గరలో రెవెన్యూ డ్రైన్ పై గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు, మరో పదహారు లక్షలతో ఆగర్తి పాలెం గ్రామంలో మల్లవరం బ్రాంచి చానెల్ పై ఆగర్తి పాలెం నుండి వెలివెల వెళ్ళే దారిలో గ్రావెల్ రహదారి నిర్మాణ పనులకు,28.50 లక్షలతో వెలివెల గ్రామంలో జిన్నూరు చానెల్ పై వెలివెల బ్రిడ్జ్ దగ్గరలో గ్రావెల్ రహదారి ర్మాణ పనులకు, 9.67 లక్షలతో వెలివెల బ్రిడ్జ్ దగ్గరలో జిన్నూరు చానెల్ త్రవ్వ పనులకు, 31 లక్షలతో జిన్నూరు చానెల్ పై పైలోడు పుంత దగ్గరలో గ్రావెల్ రహదారి ర్మాణ పనులకు, 59 లక్షలతో జిన్నూరు చానెల్ కడలి వారి పాలెం వద్ద వంతెన పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం రైతు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ వ్యవస్థను వ్యవసాయాన్ని గాలికి వదిలేయగా నేడు చంద్రబాబు ఆ రెండు రంగాల్లో గాడిలో పెట్టి రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కోటల ప్రభుత్వాన్ని రైతాంగమంతా ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు సర్పంచ్ కావలి లక్ష్మీ కుమారి, %ణఎ% అధ్యక్షులు పెనుమత్స రాంబద్ర రాజు, కోడి విజయభాస్కర్ ,ఎంపీటీసీ గెద్దాడ కుటుంబరావు, రాపాక విజయరత్నం, నక్క సామ్యూల్ రాజు, బత్తుల భాస్కరరావు, వెగేస్న శ్రీహరి రాజు , పంచగల సైమన్, కలిదిండి శ్రీనివాసరాజు, పుచ్చకాయల సైమన్, శ్రీ రెడ్డి బాబులు, ఉంగరాల నరసింహారావు, గిడుగు కిరణ్, మేడిది జాన్ రాజ్, ఆ బిల్ రాజు, నున్న బో యిన సత్యనారాయణ, కంది నాగేశ్వరరావు కోటి రాంబాబు, దొమ్మేటి ఏసుదాసు, కందిబోయిన నాగరాజు, బో డబాటి నారాయణరావు, కొప్పునీడి శ్రీనివాసు, పెద్దింటి శ్రీను, డాక్టర్ శివ, రాయి ప్రసాద్, ఇంటి శ్రీరాముడు కుక్కల సత్యనారాయణ, అందికోటి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.




**టీడీపీ కార్యకర్త కుటుంబానికి**

# సంక్షేమనిధి అందజేత

**పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ తదితరులు**

నాగాయలంక, (చైతన్యరథం): ఇటీవల ఎదురు మొండి పంచాయతీలో ప్రమాదవశాత్తు చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పెదసింగు దుర్గారావుకి నివాళు ల్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధి నుండి 5 లక్షల భృతిని ఇచ్చిన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కనపర్తి శ్రీనివాసరావు, మండవ బాల వర్ధి, నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణరావు, కోడూరు మండ పార్టీ అధ్యక్షులు బండే శ్రీను, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టి బాబు గారు, దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, విశ్వనాధపల్లి పాపా,యార్లగడ్డ సీతారామయ్య,వేముల కృష్ణ రావు, కర్రా సుధాకర్ నాగరాజు, మల్లి, కుక్క శ్రీను, గుడివాక శివరాం, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మంత్రి రామానాయుడు శ్రమదానం

**చింతపర్రు అరుంధతి పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్లాబ్ పనులు**

**అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ దశల వారీగా నిర్మాణాలు**

పాలకొల్లు, (చైతన్యరథం): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు శ్రమదానం చేశారు. పాలకొల్లు మండలం చింతపర్రు అరుంధతి పేటలో ఆదివారం జరిగిన విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో కార్మికులతో కలిసి ఆయన స్వయంగా పాల్గొన్నారు. కంకర ను పారతో గిన్నెలో వేసుకొని నెత్తి మీద పెట్టుకొని మిల్లర్ లో పోశారు.



ఇసుక, సిమెంట్ ను పోశారు. స్లాబ్ పైకి ఎక్కి కాంక్రీట్ పనులు చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా చెమటలు కారుతున్న పట్టించుకోలేదు. ఆయన పనుల్లో చురుగ్గా పాల్గొనడం చూసి ప్రతి ఒక్కరూ శభాష్ రామానాయుడు అంటూ కొనియాడారు. అక్కడే ఆయన టిఫిన్ చేశారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ స్లాబ్ నిర్మాణ పనులను గత అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభించి ఆనాడు శ్రమదాన పనులు చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలిగా ఆర్య పేటలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల స్లాబ్ నిర్మాణ పనుల్లో శ్రమదానం చేశారు. ఆ రోజే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శ్రమదాన పనులు అనంతరం మంత్రి రామానాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రామ్ వంటి మహనీయుల విగ్రహాలన్నిటికీ ఎండ వానకు తడవకుండా రక్షణగా స్లాబ్ నిర్మాణాలు చేపడతానని. చెప్పారు. ఆయా స్లాబ్ పనుల్లో అవకాశం ఉన్నంతవరకు శ్రమదానం చేస్తానని మంత్రి రామానాయుడు చెప్పారు. అంబేద్ అంబేద్కర్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని, తన తండ్రి ధర్మారావు పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ స్లాబ్ నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేస్తానని చెప్పారు.మహనీయుల విగ్రహాల స్థాపన, వాటి పరిరక్షణ పనుల్లో స్వయంగా పాల్గొంటే ఎంతో ఆనందం , సంతృప్తిని ఇస్తుందన్నారు.ఏ పని నైనా ఆదేశాలు ఇచ్చి చేయించడం కంటే ఆచరించి చూపిస్తేనే ప్రజలు అనుసరిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు సవరపు వెంకటేశ్వరరావు , సవరపు నాని బాబు, కొండేటి గాంధీ, లక్కవరపు శ్రీను, వసంతాడ జాను, , గుమ్మాపు రాజేష్, సవరపు లాజర్ కొండేటి నరసింహారావు, కొండేటి చిన్న వెంకయ్య, కామంచి కిషోర్, భరతల కిషోర్, గుమ్మాపు సిసింద్రీ, గుమ్మాపు నవీన్, వీరమల్లు శ్రీను, వాసా మల్లికార్జున రావు, అందేశ్వరరావు, అదే కోట నాగయ్య, గరగపర్రు రాజు, మోతుకూరి ప్రసన్నకుమార్, కవిటిక బుద్దేశ్వర రావు కోడి విజయభాస్కర్ పెనుమత్స శ్రీనివాసరాజు తొంట సుబ్బారావు పాల్గొన్నారు





# మత్స్యకారుల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

**మత్స్యకారుల తరుపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు**

**మత్స్యకారసేవలో కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**- ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా గంగపుత్రులకు యిచ్చిన మాట తప్ప లేదు.**

**- మత్స్యకారుల ఖాతాలలో 20 వేల రూపాయలు వేట విరామ భృతి జమ చేశారు.**

**- అభివృద్ధిని విస్మరించకుండా సంక్షేమ పథకాలు కొనసాగించడం చంద్రబాబుకే సాధ్యం**

కోవూరు, చైతన్యరథం): నాటి స్వర్గీయ నందమూరి తారకరామారావు నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు మత్స్యకారుల సంక్షేమానికి పాటు పడుతున్నది తెలుగుదేశం పార్టీయేనని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాళెం గ్రామంలో ఆమె "మత్స్యకార సేవలో" పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఊటుకూరు పెద్దపాళెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక మత్స్యకారులు ఘనస్వాగతం పలికి స్థానిక వెంకయ్య స్వామీ ఆలయంలో పూజలు నిర్వహించారు. మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. దారి పొడవునా పూల వర్షం కురిపించి అభిమానాన్ని చాటుకుంటూ విజయోత్సవ ర్యాలీని తలపించారు. భారీ గజమాల విన్నూత్నంగా చేపల మాలతో మత్స్యకార నాయకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని ఘనంగా సన్మానించారు.

### మత్స్యకారుల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ 20 వేల రూపాయల వేట



నిషేధకాల భృతిని గంగపుత్రుల ఖాతాలలో జమ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కోవూరు నియోజకవర్గ మత్స్యకారుల తరుపున ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా ఓ వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమ పథకాలు అమలు చేయగల సామర్థం చంద్రబాబు నాయుడుకే వుందన్నారు. మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే చంద్రబాబు నాయుడు గారి ఆశయమన్నారు. ఫిషరీస్ అధికారులు చొరవ తీసుకొని మత్స్యకారుల సంక్షేమం కోసం ఉద్దేశించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. స్థానిక సర్పంచ్ చేసిన వినతి పై స్పందిస్తూ మత్స్య సంపదను సకాలంలో మార్కెట్ కు తరలించుకునేందుకు వీలుగా సముద్రం వరకు సిమెంట్ రోడ్డు వేస్తానని హామీ యిచ్చారు. గతంలో కోవూరు నియోజకవర్గంలో 3 వేల 28 మందికి 3 కోట్ల 2 లక్షల 80 వేల రూపాయలు యిస్తే శాతం కూటమి ప్రభుత్వం వచ్చాక 3 వేల 102 మంది గంగపుత్రులకు 6 కోట్ల 20 లక్షల 40 వేల రూపాయలు వేట విరామ భృతిగా ఇవ్వడం తమ ప్రభుత్వ ఘనతగా కొనియాడారు.

### సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

స్థానిక నాయకులు అధికారులు పరస్పర సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు. వితంతు పెన్షన్ నమోదులో సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రతి నెల 1 వ తేదీన క్రమం యిచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అక్క చెల్లమ్మలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలెండర్లు తదితర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని నాయకులు, అధికారులను కోరారు. రానున్న విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక సదుపాయాలతో తల్లిదీవెన పథకం అందించేందుకు మంత్రి లోకేష్ గారు కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి జాడే లేని ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి సారథ్యంలో గుంతల రహిత రోడ్లు, గ్రామాలలో జరుగుతున్న నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. కోవూరు నియోజకవర్గంలో 22 వేల వరకు నిరక్షరాస్యులు వున్నారని సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమంలో స్థానిక నాయకులు భాగస్వాములు కావాలని కోరారు. 2,500 ద్వారా ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వయోజన విద్యా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకార నాయకులు నాయకులతో పాటు ఫిషరీస్ జెడి నాగేశ్వరరావు, బుచ్చి ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మెన్లు మోర్ల సుప్రజ, నస్రీన్ ఖాన్, ఊటుకూరు పెద్దపాళెం గ్రామ సర్పంచ్ మేకల శేషమ్మ, ఎంపిటిసి బుజ్జమ్మ, జెడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, పెన్నాడెల్టా చైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్



రెడ్డి,ఇందుకూరుపేట మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రనాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి టిడిపి మండల నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి కోవూరు టిడిపి నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి ఎంపిటిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు

### నెల్లూరు రూరల్ ఓటర్లకు ఎంపీ వేమిరెడ్డి కితాబు

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం దేవరపాలెం గ్రామంలో 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ములుమూడి, కందమూరు రోడ్డును నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ?303 అభివృద్ధి పనులు కార్యకర్తల చేత శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు చేయించడం గొప్ప విషయమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ పొట్టేపాలెం, ములుమూడి కలుజు మీద బ్రిడ్జిలను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో సాధిస్తామన్నారు.



# మధుసూధన్ కుటుంబానికి తోడుగా ఉంటాం

**- రాష్ట్ర ప్రభుత్వం తరపున 10 లక్షల చెక్కు అందజేసిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

**- ఉగ్రవాదంపై చర్యలకు కేంద్రం సిద్ధం అవుతోంది : ఎంపీ వేమిరెడ్డి**

కావలి, (చైతన్యరథం): ఉగ్రవాద దాడిలో మృతి చెందిన కావలి పట్టణానికి చెందిన మధుసూదన్ కుటుంబ సభ్యులను నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదివారం పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి పది లక్షల చెక్కును కావలి ఆర్డీవో వంశీకృష్ణ ఆధ్వర్యంలో నేతలు అందజేశారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాద దాడి జరగడం దురదృష్టకరమన్నారు. దాడిలో కావలికి చెందిన మధుసూదన్ మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ స్థితిగతులను పరిశీలించామని, తప్పకుండా ప్రభుత్వం తరపున తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం





అందించిన 10 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.. కేంద్ర ప్రభుత్వం తరపున వారికి అందాల్సిన సదుపాయాలను అందజేసే ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే కుటుంబంలో ఒకరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా తాము ప్రయత్నిస్తామని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయాలకు మేమంతా కట్టుబడి ఉంటామని, పాకిస్తాన్‌పై ప్రతీకారం తీసుకునేందుకు కేంద్రం చూస్తోందన్నారు. ఇప్పటికే సింధూ జలాలను నిలిపివేసిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబంలో పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని వివరించారు.

ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ..ఉగ్రవాద దాడులు జరగడం దురదృష్టకరమని, మధుసూదన్ రావు మృతి చెందడం కుటుంబానికి తీరని లోటన్నారు. మధుసూదన్ కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం తరఫున 10 లక్షలు చెక్కును అందజేశామని చెప్పారు. పాకిస్తాన్ చర్యలను ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఎదుర్కొందామని, ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు భారతదేశం ఏకం అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. కని పెంచిన తల్లి,తండ్రులకు వృద్దాప్యం లో చేదోడు గా ఉండాలని విదేశాల్లో ఉన్నత కొలువులను సైతం వదులుకొని వచ్చిన మధుసూదన్ ముష్కరుల బారిన పడి ప్రాణాలు కోల్పోవడం మనస్సును కలిచివేస్తోందని అన్నారు. మధుసూదన్ రావు కుటుంబ సభ్యుల ఆలోచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్తామని, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# మత్స్యకారులకు అండగా ఉండేది టీడీపీ ప్రభుత్వమే

**ఎన్నికల ముందు గంగపుత్రులకు ఇచ్చిన హామీని నెరవేర్చాం**

**“మత్స్యకారుల సేవలో” పథకంపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన**

**ఫిష్ అంధ్రా ఒక దోపిడీ పథకం, చేపల ఎగుమతిలో ఏపీ అగ్రస్థానం**



అనంతపురం, (చైతన్యరథం): మత్స్యకారులకు మొదటి నుంచి అండగా ఉండేది తెలుగుదేశంపార్టీ ప్రభుత్వమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మత్స్యకారుల సేవలో పథకం ప్రారంభం ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.20వేల సాయాన్ని విడుదల చేయడం గొప్ప విషయమన్నారు. దీని ద్వారా 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరనుందన్నారు. గతంలో మత్స్యకారుల విషయంలో వైసీపీ మోసపూరిత హామీలు ఇచ్చిందన్నారు. దానిని సక్రమంగా అమలు చేయక మత్స్యకారులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఫిష్ ఆంధ్ర పేరుతో రూ.300 కోట్లు దుర్వినియోగం చేశారన్నారు. దీని ద్వారా ఒక్క మత్స్యకారుని కుటుంబానికైనా మేలు జరిగిందేమో వారు సమాధానం చెప్పాలన్నారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని.. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టామని గుర్తు చేశారు. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చామన్నారు. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామన్నారు. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలుండగా.. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం టాప్ ప్లేస్ లో ఉందన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇస్తున్న ప్రోత్సాహం వలనే సాధ్యమవుతోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి**



మంత్రాలయం, (చైతన్యరథం): ఎన్నికల్లో హామీ మేరకు వేట నిషేధ సమయంలో రూ. 20,000 సాయం విడుదల...1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి..మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మత్స్యకారులంతా రుణపడి ఉంటారని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. పథక ప్రారంభంపై ఆయన స్పందించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి.. విడుదల చేయడం జరిగింది. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. మత్స్యకార గ్రామాలకు గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయని వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయమని అన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించిన కూటమి ప్రభుత్వం ఆచరణలో అమలు చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా బాగుపడిందా? అని నిలదీశారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందన్నారు. 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చాము. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నామన్నారు.

మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లిస్తున్నామన్నారు. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్‌పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నామన్నారు.

**చేపల ఎగుమతుల్లో ఏపీ టాప్**

రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయని చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉందని అన్నారు.

దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోందన్నారు. ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయి. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. లి చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయి. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలి. మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలి అంటూ మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# ఉదయగిరిలో గ్రామ కమిటీల ఎన్నిక

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరు**

జలదంకి, (చైతన్యరథం): జలదంకి మండలం కమ్మవారి పాలెం గ్రామంలో ఆదివారం టిడిపి గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. మండలం మరియు గ్రామ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో టిడిపి గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. ఐక్యంగా గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడాలన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వారిని ఉపేక్షించేది లేదన్నారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ కమిటీలు పార్టీ, మరియు గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య తెలుగుదేశం మండల నాయకులు గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**పి.గన్నవరం నియోజకవర్గం పి.గన్నవరం మండలం ఊడిమూడి గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగితో కలిసి పాల్గొన్న టీఎన్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ రాజు**



# మత్స్యకార సేవలో సీఎం చంద్రబాబుకు క్షీరాభిషేకం

అనంతపురం, (చైతన్యరథం): చేప వేట నిషేధ సమయములో మత్స్యకారులకు ఇచ్చే వృత్తిని పదివేల నుంచి 20 వేలకు పెంచిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుకుంటూ అనంతపురం జిల్లా టిడిపి బెస్త సాధికార సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రివర్యులు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జిల్లా బెస్త టీడీపీ నాయకులు మేక చంద్రబాబు, బీసీ సెల్ స్టేజ్ సెక్రెటరీ కులాయప్ప , రాష్ట్ర బెస్త సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చేపలహరి, బెస్త సాధికార కమిటీ సభ్యులు మేక షణ్ముక, సింగలమల్ల బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, అనంతపూర్ పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి బెస్త పవన్ ,బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు మేక జస్వంత్ వ్యాస్ , బెస్త వెంకటేష్ టీడీపీ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, 24 డివిజన్ టీడీపీ నాయకులు బేస్త అశోక్ , బెస్త శంకర్ తదితరులు పాల్గొన్నారు.







**పెనమలూరు నియోజకవర్గంలోని తాడిగడప సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు**

# కాశ్మీర్ అభివృద్ధిని ఓర్వలేకే ఉగ్రదాడి

## పహల్గాం బాధితులకు న్యాయం చేస్తాం - ఉగ్రవాదులను ఏరేస్తాం - మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ సాధిస్తున్న అద్భుత పురోగతిని చూసి ఓర్వలేకే.. ఉగ్రవాదులు అమాయకులపై దాడి చేశారని ప్రధాని నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. మనసులో మాట పేరుతో ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమం 121వ ఎసిపోడ్లో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడి తనను ఎంతగానో కలచివేసిందని.. దీనిపై ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడన్నారు. ఉగ్రదాడి చిత్రాలను చూస్తుంటే ప్రతి భారతీయుడి రక్తం మరిగిపోతోందని ఆక్రోశం వెలిబుచ్చారు. ఈ దాడి పిరికిపందల చర్య అని అన్నారు.

దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ.. ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని.. ఇదే భారత్‌లో ఉన్న గొప్పదనమని కీర్తించారు. జమ్మూ కశ్మీర్‌లో శాంతిని స్థాపించేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. యువత ఉద్యోగాల వైపు వెళ్తున్నారు. ప్రజాస్వామ్యం బలపడుతోంది. పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ప్రజల ఆదాయం పెరుగుతోంది. యువతకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. తిరిగి శాంతియుత వాతావరణం కనిపించడం మొదలైంది. ఇది చూసి దేశ



శత్రువులు, జమ్మూ కాశ్మీర్ శత్రువులు ఓర్వలేకపోయారు. మళ్లీ అంతా నాశనం చేయాలని పెద్ద కుట్రను అమలు చేశారు. కాశ్మీరును మరోసారి నాశనం చేయాలనుకున్నారని మోదీ ధ్వజమెత్తారు. పహల్గాం ఉగ్రదాడి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని.. దాడికి పాల్పడిన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధిస్తామని ప్రధాని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై చేస్తున్న యుద్ధంలో దేశ ఐక్యత, 140 కోట్లమంది ప్రజల మద్దతు భారత సైన్యానికి అతిపెద్ద బలమని పేర్కొన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుకతో వ్యతిరేకించడాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయన్నారు. ఈ ఉగ్రవాద దాడి తర్వాత, ప్రపంచం నలుమూలల నుంచి నిరంతరం సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ నాయకులు కూడా నాకు ఫోన్ చేశారు. లేఖలు రాశారు. సందేశాలు కూడా పంపారు. ఈ దారుణమైన ఉగ్రవాద దాడిని అందరూ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు వారు సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులకు ప్రపంచం అండగా నిలుస్తోంది. భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ అన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారి వెన్ను విరుస్తామని హెచ్చరించారు.

## గంభీర్‌కు బెదిరింపు మెయిల్

### - ఇంజనీరింగ్ విద్యార్థి అరెస్ట్



న్యూఢిల్లీ: భారత సీనియర్ క్రికెట్ జట్టు ప్రధాన కోచ్, బీజేపీ మాజీ ఎంపీ గౌతమ్ గంభీర్‌ను చంపేస్తానని బెదిరించిన నిందితుడిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. గౌతమ్ గంభీర్‌కు బెదిరింపు మెయిల్స్ పంపిన వ్యక్తి గుజరాత్‌కు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి జిగ్నేశ్ సిన్హ్ పర్మార్ (21)గా గుర్తించారు. 'ఐసిస్ కాశ్మీర్' అనే మెయిల్ ఐడీతో 'ఐ కిల్ యూ' అంటూ గౌతమ్ గంభీర్‌కు బెదిరింపు మెయిల్స్ చేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేసి.. జిగ్నేశ్ సిన్హ్ పర్మార్‌ను అరెస్ట్ చేశారు. అతని మానసిక స్థితి సరిగ్గా లేదని, ఆరోగ్య సమస్యలు ఉన్నాయని కుటుంబసభ్యులు ఢిల్లీ పోలీసులకు తెలిపారు. ఈ నెల 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ద రెసిస్టెంట్ ఫ్రంట్ టెర్రరిస్టులు 26 మందిని కాల్చి చంపిన విషయం తెలిసిందే. అదే రోజున అనుమానాస్పద జీ మెయిల్ ఖాతా నుండి గౌతమ్ గంభీర్‌కు బెదిరింపు మెయిల్ వచ్చింది. 'ఐ కిల్ యు' అని బెదిరింపు వచ్చింది. దీనిపై గౌతమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేశామని, గుజరాత్‌కు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని అరెస్ట్ చేశామని పోలీసు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సెంట్రల్) ఎం హర్ష వర్ధన్ ఈ విషయంపై ఒక ప్రకటన విడుదల చేశారు. 'జిగ్నేష్ సింగ్ పర్మార్ ఓ ఇంజనీరింగ్ విద్యార్థి. అతడి మానసిక పరిస్థితి బాగోలేదు. అతడు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని విద్యార్థి కుటుంబం తెలిపింది. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది' అని పేర్కొన్నారు.

## నౌకా విధ్వంసక క్షిపణులను పరీక్షించిన భారత్



ముంబయి: పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భారత నౌకాదళం సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే అరేబియా సముద్రంలో నౌకా విధ్వంసక క్షిపణులను పరీక్షించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రకటించింది. పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరడంతో నౌకాదళ సన్నద్ధతను పరీక్షించుకునేందుకు వీటిని ప్రయోగించింది. ఈ యుద్ధనౌకల్లో కోల్‌కతా-క్లాస్ డిస్ట్రాయర్లు, నీలగిరి, క్రివాక్-క్లాస్ ఫ్రిగేట్‌లు ఉన్నాయి. సముద్ర జలాల్లో ఎప్పుడైనా.. ఎక్కడైనా భారత ప్రయోజనాలను కాపాడేందుకు ఇండియన్ నేవీ సిద్ధమని ప్రకటించింది. మూడ్రోజుల క్రితమే భారత్ ఇదే సముద్రంలో మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (ఎంఆర్-ఎస్ఏఎం)తో సీ స్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించింది. గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు వెల్లడించింది. సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీ స్కిమ్మింగ్ టార్గెట్లుగా పేర్కొంటారు.

మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్.. భారతదేశంతో ఉన్న అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలను కూడా రద్దు చేసింది. నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యాన్ని రెచ్చగొడుతూ పదే పదే కాల్పులు జరుపుతోంది. అయితే పాకిస్తాన్ సైన్యం కాల్పులకు.. భారత్ సైన్యం దీటుగా జవాబు ఇస్తోంది.

## జూన్ నుంచి కైలాస్ మానససరోవర యాత్ర



న్యూఢిల్లీ: ఐదేళ్లుగా నిలిచి పోయిన కైలాస్-మానససరోవర్ యాత్రను ఈ ఏడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింల్లో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. 50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్లోని లిపులేఖ్ పాస్ నుంచి, 10 బృందాలు సిక్కింలోని నాథులా పాస్ నుంచి ఈ యాత్రకు తరలి వెళ్తాయని వెల్లడించింది. యాత్ర కోసం దరఖాస్తులను ఎశీఎఎ. స్త్రశీజ.ఱఅలో సమర్పించవచ్చని, కంప్యూటర్ జనరేటెడ్ విధానం ఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది. కొవిడ్ కారణంగా కైలాస పర్వతం, మానసరోవర్ సరస్సు యాత్ర 2020లో ఆగిపోయింది. ఆ తర్వాత గల్వాన్ ఘర్షణల కారణంగా భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. గతేడాది రష్యాలో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే కైలాస్-మానసరోవర్ యాత్రను తిరిగి ప్రారంభిస్తున్నారు.

## రక్షణ మంత్రితో సీడీఎస్ భేటీ

న్యూఢిల్లీ: భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఢిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భద్రతా దళాలు తీసుకుంటున్న చర్యలు, సరిహద్దులో ప్రస్తుత పరిస్థితుల గురించి చర్చించినట్లు సమాచారం. మరోవైపు బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌధరీ కూడా రక్షణమంత్రితో భేటీ అయ్యారు. సరిహద్దులో పాక్ బలగాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ ఈ వరుస భేటీలకు ప్రాధాన్యం సంతరించుకుంది.

ఇదిలాఉంటే, పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుపై భారత ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. వీటిని జీర్ణించుకోలేని పాక్ నేతలు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇదే సమయంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్న పాక్ సైన్యం.. నియంత్రణ రేఖ వెంట దాడులకు పాల్పడుతోంది. వీటిని భారత సైన్యం దీటుగా తిప్పికొడుతోంది. ఇలా సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పారామిలిటరీ, సైన్యానికి ఇచ్చిన సెలవులు రద్దు చేసి, వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు వెళ్లాయి. అటు జమ్మూ కశ్మీర్ లోనూ భారీగా సైన్యాన్ని మోహరించారు.

## ఎన్ఐఏ చేతికి పహల్గాం ఉగ్రదాడి కేసు

శ్రీనగర్: పహల్గాం ఉగ్రదాడి ఘటనపై భారత భద్రతా బలగాలు, జమ్మూకశ్మీర్ పోలీసులు..సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు తాజాగా ఈ కేసును జమ్మూకశ్మీర్ పోలీసుల నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారికంగా తీసుకుంది, ఉగ్రదాడి జరిగిన తర్వాత ఎన్ఐఏ బృందాలు పహల్గాంలో విచారణను ప్రారంభించాయి. ఘటన జరిగిన సమయంలో ఉగ్రవాదులను చూసిన పర్యాటకులను పోలీస్ ఇన్స్‌పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఉగ్రవాద నిరోధక సంస్థకు చెందిన పోలీసు సూపరింటెండెంట్ పర్యవేక్షణలో విచారిస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. పర్యటన సమయంలో ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. పహల్గాంలోకి ప్రవేశించే, నిష్క్రమించే ప్రాంతాల్లో ఫోరెన్సిక్ బృందం సహాయంతో తనిఖీలను ముమ్మరం చేశామన్నారు. బైసరన్ ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ముష్కరులు కాల్పులు జరిపిన విషయం తెలుసుకొని తొలుత సీఆర్పీఎఫ్ క్విక్ యాక్షన్ టీమ్ స్పందించింది. 25 మంది కమాండోలతో కూడిన బృందం రాళ్లు, బురద మార్గంలో దాదాపు 40-45 నిమిషాలు ట్రెక్కింగ్ చేసి ఘటనాస్థలానికి చేరుకుంది. వెంటనే పహల్గాం చుట్టూ సీఆర్పీఎఫ్ యూనిట్ చెక్‌పోస్టులు, ఘటనాస్థలానికి సమీపంలో సురక్షిత పాయింట్లను ఏర్పాటు చేసింది. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని పర్యాటకులను ఇతర ప్రాంతాలకు తరలించారు.


**ఎన్ఐఏ చేతికి పహల్గాం ఉగ్రదాడి వీడియో**

పహల్గాం దాడికి సంబంధించిన అత్యంత కీలక ఆధారమైన ఓ వీడియో ఇప్పుడు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేతికి వచ్చింది. బైసరన్‌కు వచ్చే టూరిస్టుల కోసం రీల్స్‌ను చిత్రీకరించే ఓ స్థానిక వీడియో గ్రాఫర్ ఈ దాడి మొత్తాన్ని కెమెరాలో బంధించాడు. దాడి జరిగే సమయంలో అతడు ఓ చెట్టుపై దాక్కొని మొత్తాన్ని చిత్రీకరించాడు. ఆ వీడియోల ఆధారంగా జరిగిన దారుణాన్ని ఓ వరుస క్రమంలో తెలుసుకోవటం జాతీయ దర్యాప్తు సంస్థకు సులభం కానుంది. ఉగ్రవాదులు రెండు గ్రూపులుగా విడిపోయి లోయలో వేర్వేరు దిక్కుల నుంచి కాల్పులు జరిగినట్లు అధికారులు గుర్తించారు. తొలుత పర్యాటకులను ముస్లిం మతాచారాన్ని పాటించమని ఇద్దరు ఉగ్రవాదులు బెదిరించారు. ఆ తర్వాత దాదాపు నలుగురిని కాల్చి చంపారు. దీంతో ఒక్కసారిగా భయాందోళనలు మొదలయ్యాయి. పర్యాటకులు తలోదిక్కులకు పారిపోగా.. జిప్లాన్ అనే ప్రదేశం నుంచి మరో ఇద్దరు ఉగ్రవాదులు బయటకు వచ్చి కాల్పులు మొదలుపెట్టారు. అదే సమయంలో ఒక ఫొటోగ్రాఫర్ ప్రాణాలు కాపాడుకోవడానికి పరిగెత్తి.. తూటాలను తప్పించుకోవడానికి చెట్టు కొమ్మపై దాక్కొన్నాడు. ఆ తర్వాత మొత్తం ఘటనను చిత్రీకరించాడని ఓ సీనియర్ అధికారి వెల్లడించాడు. జాతీయ దర్యాప్తు సంస్థ అతడిని ప్రశ్నించి ఆధారాలు సేకరించింది. ఉగ్రవాదులు, వారికి సహకరించిన ఓవర్ గ్రౌండ్ వర్కర్లను గుర్తించేందుకు ఈ వీడియో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉగ్రవాదులు స్థానికుల నుంచి రెండు ఫోన్లు కూడా లాక్కున్నట్లు దర్యాప్త బృందాలు గుర్తించాయి. వీటిల్లో ఒకటి పర్యాటకుడిది కాగా.. రెండోది స్థానికులది. ఇప్పుడు వాటిని ట్రాక్ చేసేందుకు అధికారులు యత్నిస్తున్నారు. వీటి ఆధారంగా ఉగ్రవాదుల ప్రస్తుత లొకేషన్లు కూడా కనుగొనే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దాడి తర్వాత నుంచి అవి స్విచ్ఛాఫ్ అయినట్లు గుర్తించారు. ఇక ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఎం4 రైఫిల్ ఖాళీ తూటాలను గుర్తించారు.

చైతన్యరథం

# భారత్‌పై దాడి కోసం 130 అణుబాంబులు

## - పాక్ మంత్రి ప్రేలాపనలు



భారతకు వ్యతిరేకంగా పాకిస్థాన్ మంత్రులు, అధికారుల పిచ్చి ప్రేలాపనలు ఆగటం లేదు. భారత్‌పై దాడి చేసేందుకు 130 అణుబాంబులు సిద్ధంగా ఉంచినట్లు పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ తాజాగా బహిరంగ బెదిరింపులకు దిగారు. వీటితోపాటు ఘోరీ, షహీన్, ఘజ్నవి క్షిపణులు కూడా ఉన్నాయన్నారు. సింధూ జలాలను భారత్ నిలిపివేస్తే.. పూర్తి స్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు దేశంలోని వివిధ రహస్య ప్రాంతాల్లో భద్రపర్చామని.. భారత్ కవ్విస్తే దాడికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. మా వద్ద ఉన్న ఆయుదాలు, క్షిపణులు ప్రదర్శన కోసం కాదు. అణ్వాయుధాలను ఎక్కడ ఉంచామో ఎవరికీ తెలియదు. మా బాలిస్టిక్ క్షిపణులు భారత్‌ను లక్ష్యంగా చేసుకొంటాయని అబ్బాసీ పేర్కొన్నారు. పాకిస్థాన్ నుంచి ఎదురుకానున్న తీవ్ర పరిణామాలను భారత్ ఇప్పటికే అర్థం చేసుకుంటోందని. అబ్బాసీ వ్యాఖ్యానించారు. రెండ్రోజులు గగనతలం మూసేస్తేనే భారత వైమానిక రంగం తీవ్ర గందరగోళంలో కూరుకుపోయిందన్నారు. మరో 10 రోజులు ఇలానే చేస్తే ఏకంగా భారత విమానయాన సంస్థలు దివాలా తీస్తాయన్నారు. అంతేకాదు.. ఇబ్బందులు ఎదుర్కోవడానికి తామూ సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు.

అంతకు ముందురోజే పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఉగ్రవాదులకు మద్దతు, శిక్షణ, ఉగ్రసంస్థలకు ఆర్థిక సహకారం వంటి చెత్త పనులన్నీ పశ్చిమదేశాల కోసం చేశామని అంగీకరించారు. ఇది పొరపాటేనని, ఆ పర్యవసానాలతో తమ దేశం ఇబ్బందులకు గురవుతోందని వాపోయారు. జమ్మూకశ్మీర్ పహల్గాంలోని బైసరన్లో ఉగ్రదాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా "ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది.. దీనిపై మీ స్పందన ఏమిటని అని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేది. ఆపై 9/11 దాడుల తర్వాత ఇదే పరిస్థితి ఎదురైంది. పాక్‌లోని గత ప్రభుత్వాలు తప్పులు చేశాయని భావిస్తున్నానన్నారు.

## భద్రతా సిబ్బంది సమక్షంలోనే

# అమెరికా మంత్రి బ్యాగ్ చోరీ

## - వారం తరువాత నిందితుడి అరెస్ట్

అమెరికాలో దేశ అంతర్గత భద్రతకు బాధ్యత వహించే డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ మంత్రి క్రిస్ట్ నియోమ్ ఖరీదైన బ్యాగ్‌ను ఓ దొంగ అపహరించాడు. దాదాపు వారం రోజుల పాటు పోలీసులు జల్లెడ పట్టి నిందితుడిని అరెస్టు చేశారు.

ఈ నెల 20న క్రిస్ట్ నియోమ్ తన కుటుంబంతో కలిసి ఈస్టర్ పార్టీ కోసం శ్వేత సౌధానికి సమీపంలో ఉన్న ది క్యాపెటల్ బర్గర్ రెస్టారెంట్‌కు వెళ్లారు. అదే సమయంలో ఓ వ్యక్తి ముదురు రంగు దుస్తులు, బేస్‌బాల్ క్యాప్, ముఖానికి సర్జికల్ మాస్క్ పెట్టుకొని లోపలికి వచ్చాడు. ఒక్కసారి చుట్టూ చూసి.. నియోమ్ పక్క టేబుల్‌పై కూర్చొని.. బ్యాగును అపహరించుకుపోయాడు. అది ఖరీదైన గూచి బ్రాండ్ బ్యాగ్. దాని ధర 4,400 డాలర్లు(రూ. 3.76 లక్షలు). అందులో 3,000 డాలర్ల (రూ. 2.50లక్షలు) నగదు, ఆమె



పాస్‌పోర్టు, డీహెచ్‌ఎస్ బ్యాడ్జ్, అపార్ట్‌మెంట్ తాళం చెవులు, రహస్య పత్రాలు ఉన్నాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆ రెస్టారెంట్‌కు చెందిన సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తి కదలికలు గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై నియోమ్ ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ..చోరీ ఘటనతో తాను షాక్‌కు గురయ్యానన్నారు. నా బ్యాగ్‌ను కాలి పక్కనే పెట్టుకున్నాను. ఓ వ్యక్తి వచ్చి.. పక్కనే కూర్చొని కాలితో దానిని కొన్ని అడుగుల దూరం లాగి.. దానిపై కోట్ వేసి తీసుకొని వెళ్లిపోయాడు. ఇలాంటి ఘటనల్లో సామాన్య ప్రజలు బాధితులుగా ఉంటారనే విషయం నాకు అర్థమైందని పేర్కొన్నారు. నిందితుడు ప్రొఫెషనల్ దొంగ అని ఆమె వెల్లడించారు. అరెస్ట్ అయిన దొంగ ఈస్ట్‌కోస్ట్ గ్యాంగ్ సభ్యుడని అధికారులు చెబుతున్నారు. ఈ ముఠా అత్యంత విలువైన వస్తువులను తస్కరించడంలో దిట్ట అని వెల్లడించారు. నియోమ్‌కు రక్షణగా ఎప్పుడు సాధారణ దుస్తుల్లో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఉంటారు. వారు కూడా దొంగతనం జరిగే సమయంలో అదే రెస్టారెంట్లో ఉన్నట్లు తెలుస్తోంది.

# 20 ఏళ్లుగా కోమాలోనే!

రాజకుటుంబంలో పుట్టాడు. రూ.వేల కోట్ల సంపద కానీ, విధి వక్రీకరించింది. ఓ ప్రమాదంలో గాయపడి కోమాలోకి వెళ్లిపోయాడు. ఏదైనా అద్భుతం జరిగి తమ కుమారుడు మళ్లీ ఈ ప్రపంచాన్ని చూస్తాడనే ఆశతో ఆ తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఇలా ఇరవై ఏళ్లు గడుస్తున్నప్పటికీ అతడి ఆరోగ్యంలో పురోగతి కనిపించడం లేదు. ఇదీ సౌదీ యువరాజు అల్-వహీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్ విషాద కథ. ఇటీవల ఆయన 36వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు.



బిలియనీర్, యువరాజు ఖలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ కుమారుడే అల్-వహీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్. బ్రిటన్‌లోని మిలిటరీ కాలేజీలో చదువుతుండేవాడు. 2005లో జరిగిన కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటినుంచి కోమాలో ఉన్న ఆయనకు సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని కింగ్ అబ్దుల్ అజీజ్ మెడికల్ సిటీ కాలేజీలో చికిత్స అందిస్తున్నారు. ట్యూబ్ ద్వారానే ఆయనకు ఆహారం అందిస్తున్నారు. గత 20 ఏళ్లుగా కోమాలోనే ఉన్న ఆయన్ను 'స్లీపింగ్ ప్రిన్స్'గా పిలుస్తుంటారు.

వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నప్పటికీ యువరాజు కోలుకునే అవకాశం లేదని భావించిన వైద్యులు, దానిని తొలగించాలని 2015 లో సిఫార్సు చేశారు. అయితే, అతడి తండ్రి అందుకు నిరాకరించారు. ఎప్పుడైనా ఏదైనా అద్భుతం జరిగి తన కుమారుడు కోలుకోవచ్చనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాదంలో తన కుమారుడు చనిపోవాలని భగవంతుడు కోరుకుంటే.. ఇప్పుడు అతడు సమాధిలో ఉండేవాడు... కానీ అలా జరగలేదు..కాబట్టి అతడు బతికే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చెప్పారు. అల్-వహీద్ తల్లి ప్రిన్సెస్ రీమా కూడా తనయుడు కోలుకుంటాడనే ఆశతో ఎదురుచూస్తున్నారు.

ఆసుపత్రిలో ఉన్న అల్-వహీద్ బిన్..

2019లో ఓసారి కోలుకుంటున్నట్లు కనిపించింది. చేతివేళ్ళు కదిలించడం, తలను అటూఇటు తిప్పడం వంటి చర్యలతో యువరాజు కుటుంబంలో ఆశలు చిగురించాయి. అయినప్పటికీ.. ఆ తర్వాత మళ్లీ ఎటువంటి పురోగతి కనిపించలేదని సమాచారం. ఇటీవల 36 ఏళ్ల వయసులోకి అడుగుపెట్టిన యువరాజు ఆరోగ్యం మెరుగుపడాలని ప్రార్థిస్తూ సోషల్ మీడియాలో ఆయన మద్దతుదారులు పోస్టులు పెడుతున్నారు.

యువరాజు అల్-వహీద్ సౌదీ రాజకుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ.. ప్రస్తుత రాజు సల్మాన్‌తో ఎటువంటి సంబంధం లేదు.



## ఇరాన్ పేలుడులో 25కు చేరిన మృతుల సంఖ్య

ఇరాన్‌లోని ఓడరేవులో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 750 మంది తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నాయి. దక్షిణ ఇరాన్‌లోని ఓ ఓడరేవులో శనివారం జరిగిన ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌లోని అతి పెద్ద నౌకాశ్రయం సమీపంలో ఈ పేలుడు జరిగింది. పేలుడు ధాటికి సమీపంలోని భవనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఒక భవనం నేలకూలింది. దట్టమైన నల్లటి పొగ వ్యాపించింది. దీంతో ఘటనాస్థలానికి సమీపంలో ఉన్న పాఠశాలలు, కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేశారు. అయితే.. ఇది దాడి కాదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరామ్‌బీ ప్పటికే స్పష్టం చేశారు. పోర్టులో నిల్వ ఉన్న కొన్ని కంటైనర్లు పేలడంతో ప్రమాదం జరిగిందని స్థానిక విపత్తు నిర్వహణ అధికారి మెహర్దాద్ హసనాదే చెప్పారు. ఈ ఘటన సంభవించడానికి అసలు కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

## క్రిమియాను రష్యాలో అంతర్భాగంగా గుర్తించం: ఉక్రెయిన్

క్రిమియాను రష్యాలో అంతర్భాగంగా తామెన్నటికీ గుర్తించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేసింది. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా, క్రిమియాపై రష్యా నియంత్రణను అమెరికా గుర్తించిందని.. ఇకపై క్రిమియా రష్యాతోనే ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల స్పష్టం చేశారు. తాజాగా ఈ విషయంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి అత్యంత సన్నిహితుడు, పార్లమెంట్ సభ్యుడు ఒలెక్జాండర్ మెరెజ్కా స్పందిస్తూ.. అమెరికా చేసిన శాంతి ప్రతిపాదనలో క్రిమియాపై రష్యా అధికారం ఉంటుందని పేర్కొనడం తమను షాక్‌కు గురిచేసిందని పేర్కొన్నారు. క్రిమియాను. తామెన్నటికీ రష్యాలో భాగంగా గుర్తించమని.. అమెరికా ప్రతిపాదనను అంగీకరించబోమని తేల్చిచెప్పారు. అమెరికా ప్రతిపాదనకు అసలు అర్థమే లేదని మెరెజ్కా అన్నారు. క్రిమియాను రష్యా చట్టవిరుద్ధంగా ఆక్రమించుకుందని.. దానిని ఆ దేశానికి పూర్తిగా ఇచ్చేయడం అసాధ్యమని పేర్కొన్నారు. దీనికి తమ దేశ రాజ్యాంగంలో మార్పులు చేయాల్సి ఉంటుందని.. దేశవ్యాప్తంగా ప్రజల అంగీకారం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. క్రిమియాను వదులుకోవడం అంటే తమ అధ్యక్షుడు జెలెన్ స్కీకి రాజకీయ ఆత్మహత్యతో సమానమని అన్నారు. దీనివల్ల ఆయన భవిష్యత్తులో ఎన్నో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అంతే కాకుండా దీనిని తమ దేశంలో రాజద్రోహంగా పరిగణిస్తారని.. ఉక్రెయిన్ ప్రభుత్వం ఎప్పటికీ అటువంటి చర్యలు తీసుకోదని అన్నారు.

మరోవైపు ప్రపంచ దేశాలు.. ఉక్రెయిన్ ప్రభుత్వం రాజకీయంగా ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నప్పటికీ తాము ఈ పోరాటాన్ని ఎన్నటికీ ఆపబోమని ఉక్రెయిన్ సైనిక అధికారులు స్పష్టం చేశారు. ఈ యుద్ధం వల్ల ఎందరో సైనికులు ప్రాణాలు కోల్పోయారని.. వారి త్యాగాలకు ఫలితం కచ్చితంగా తమ దేశ ప్రజలకు దక్కాలని అన్నారు. దక్షిణ ఉక్రెయిన్లో నల్ల సముద్రం వెంబడి ఉన్న క్రిమియా.. వ్యూహాత్మక ప్రాంతం. 2014లో రష్యా దానిని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇదే అంశంపై మాట్లాడిన ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని చెప్పారు. అయితే, ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు.. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్ కు సూచించారు. శనివారం వాటికన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమైన అనంతరం రష్యా అధ్యక్షుడిపై ట్రంప్ విరుచుకుపడ్డారు. పుతిన్‌కు యుద్ధం ఆపాలన్న ఉద్దేశం ఉన్నట్లు కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు.

# పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఆర్సీబీ

*- ఢిల్లీపై 6 వికెట్లతో ఘన విజయం*






ఐపీఎల్ 2025లో భాగంగా ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా తాజాగా జరిగిన కీలక మ్యాచులో ఢిల్లీ క్యాపిటల్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుత విజయం సాధించి ప్రతీకారం తీర్చుకుంది. 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆర్సీబీ అదరగొట్టింది. విజయంలో బ్యాటుతో కోహ్లీ(51), కృనాల్ పాండ్య (73), బంతితో భువనేశ్వర్ కుమార్, హెజిల్ వుడ్ కీలకంగా వ్యవహరించారు. కాగా, రీసెంట్ గా ఈ రెండు జట్ల మధ్య చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచులో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇకపోతే ఈ విజయంతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కు మరింత చేరువైంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఈ సీజన్ లో ఆర్సీబీకి ఇది ఏడో విజయం.


163 పరుగుల లక్ష్య ఛేదనను ఆర్సీబీ 18.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 165 రన్స్ చేసింది. ఛేదనలో ఆర్సీబీకి మంచి ఆరంభం దక్కలేదు. జకోబ్ బెథెల్ (6 బంతుల్లో 12, 1 ఫోర్, 1 సిక్స్ ) దూకుడుగా ఆడి త్వరగా పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత దేవదత్ పడిక్కల్ (0), రజత్ పటీదార్ (6) విఫలమయ్యారు. కానీ విరాట్ కోహ్లీ (47 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 51 పరుగులు), కృనాల్ పాండ్య (47 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సుల సాయంతో 73 రన్స్) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఈ సీజన్ లో కోహ్లీకి ఇది ఆరో అర్ధ శతకం కావడం విశేషం. ఆఖర్లో టిమ్ డేవిడ్ (5 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 19 పరుగులు) మెరుపులు మెరిపించాడు. అక్సర్ పటేల్ 2 వికెట్లు తీయగా.. దష్మంత్ చమీర ఓ వికెట్ పడగొట్టాడు.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బ్యాటర్లలో అభిషేక్ పోరెల్ (11 బంతుల్లో 28 పరుగులుబీ 2 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడినప్పటికీ ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. ఫాఫ్ డుప్లెసిస్ (26 బంతుల్లో 22: 2 ఫోర్లు) పర్వాలేదనిపించాడు. అయితే హేజిల్‌వుడ్ ఈ జోడిని విడదీసి ఆర్సీబీకి మొదటి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత కరుణ్ నాయర్(4)ను యశ్ దయాల్ ఔట్ చేశాడు.

దీంతో 44 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి దశలో కేఎల్ రాహుల్ (39 బంతుల్లో 41: 3 ఫోర్లు) వచ్చి పరుగులు చేయడానికి కాస్త తడబడ్డాడు. అక్సర్ పటేల్ (13 బంతుల్లో 15) పర్వాలేదనిపించాడు. ఆఖర్లో ట్రిస్టన్ స్టబ్స్ (18 బంతుల్లో 5 ఫోర్లు,1 సిక్స్ సాయంతో 34 పరుగులు) మంచి ప్రదర్శన చేశాడు. విప్రాజ్ నిగమ్ (12) పరుగులు చేశారు. దీంతో ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3/33, జోష్ హెజిల్ వుడ్ 2/36, యశ్ దయాల్, కృనాల్ పాండ్య తలో వికెట్ దక్కించుకున్నారు.

# ముంబై వరుసగా ఐదో విజయం

*- లక్నోపై 54 పరుగులతో భారీ గెలుపు*






ఐపీఎల్ 2025లో తాజాగా జరిగిన మ్యాచులో ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించింది. బ్యాటుతో బంతితో ఆల్ రౌండ్ ప్రదర్శన చేసి లక్నో సూపర్ జెయింట్స్ పై 54 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్ లో వరుసగా ఐదు విజయాలు సాధించింది. ఐపీఎల్ చరిత్రలో ముంబైకి ఇది 150వ విక్టరీ కావడం విశేషం. తాజా మ్యాచు విజయంలో రికెల్టన్ (58), సూర్యకుమార్ యాదవ్ (54), బుమ్రా 4 వికెట్లు కీలకంగా వ్యవహరించారు. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది ముంబై ఇండియన్స్.

216 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ లో నిర్ణీత 20 ఓవర్లలో 161 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. ఆయుష్ బదోని (35: 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు), మిచెల్ మార్ష్ (34: 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు), నికోలస్ పూరన్ (27: 15 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు), డేవిడ్ మిల్లర్ (24) పరుగులు చేశారు. ముంబై బౌలర్లలో బుమ్రా నాలుగు వికెట్లతో (4/22) అదరగొట్టాడు. ట్రెంట్ బౌల్ట్ (3/20) , విల్ జాక్స్ 2, కోర్బిన్ బోచ్ ఓ వికెట్ దక్కించుకున్నారు. లక్నోకు 10 మ్యాచ్లో ఇది ఐదో ఓటమి.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబై జట్టులో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (32 బంతుల్లో 58బీ 6 ఫోర్లు, 4 సిక్సులు), సూర్యకుమార్ యాదవ్ (28 బంతుల్లో 54: 4 ఫోర్లు, 4 సిక్సులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఇర ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సులుగా మలిచి, మంచి ఊపుమీద కనిపించిన రోహిత్ శర్మ ఐదో బంతికే పెవిలియన్ చేరాడు. 5 బంతుల్లో 12 పరుగులు చేసి త్వరగానే క్రీజును వదిలాడు. విల్ జాక్స్ (21 బంతుల్లో 29: 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించే ప్రదర్శన చేశాడు. తిలక్ వర్మ (6), హార్దిక్ పాండ్య (5) నిరాశపరిచారు. ఆఖర్లో నమన్ ధీర్ (11 బంతుల్లో 25), కోర్బిన్ బాష్ (10 బంతుల్లో 20) కాస్త మెరుపులు మెరిపించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 215 పరుగులు చేసింది ముంబై. లక్నో బౌలర్లలో మయాంక్ యాదవ్ 2, అవేశ్ ఖాన్ 2, దిగ్వేశ్ సింగ్ రాఠీ, ప్రిన్స్ యాదవ్, రవి బిష్ణోయ్ తలో వికెట్ దక్కించుకున్నారు.

**ముంబై ప్లే ఆఫ్స్ అవకాశాలు..**

ఈ విజయంతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది ముంబై ఇండియన్స్. ప్లే ఆఫ్స్ రేసులో మరో అడుగు ముందుకేసింది. ఇప్పుడీ జట్టు ఖాతాలో 12 పాయింట్లు(10 మ్యాచులు) ఉన్నాయి. నెట్ రన్ రేట్ 0.889 ఉంది. కాబట్టి నెక్స్ట్ ఆడబోయే నాలుగు మ్యాచుల్లో కనీసం రెండు గెలిచినా ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించినట్టే.



## శ్రీలంక చిత్తు.. భారత్ అమ్మాయిల మెరుపులు

**మహిళల ముక్కోణపు వన్డే సిరీస్‌లో టీమిండియాకు శుభారంభం**

భారత మహిళా క్రికెట్ జట్టు ముక్కోణపు సిరీస్‌ను విజయంతో శుభారంభం చేసింది. దక్షిణాఫ్రికా మహిళల జట్టు భారత్‌తో పాటు శ్రీలంక పర్యటిస్తోంది. మూడు జట్ల మధ్య ముక్కోణపు వన్డే సిరీస్ ఆదివారం ప్రారంభమైంది. తొలి మ్యాచ్‌లో భారత్ శ్రీలంక జట్టుపై ఘన విజయం సాధించింది. వర్షం వల్ల మూడు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించారు. 39 ఓవర్ల మ్యాచ్‌లో శ్రీలంక జట్టు 147 పరుగులకు ఆలౌట్ అయింది. టీమిండియా ఆ లక్ష్యాన్ని 29.4 ఓవర్లలోనే కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. భారత బ్యాటర్లలో ప్రతీకా రావల్(50, హర్లీన్ డియోల్(48), స్మృతి మంధాన(43) రాణించారు.

ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక బ్యాటర్లు భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయారు. ఓపెనర్ హాసిని పెరెరా 30 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచింది. కవీషా దిల్హరి 25 పరుగులు చేయగా.. అనుష్క సంజీవని 22 పరుగులతో కాస్త పర్వాలేదనిపించారు. మిగతా వారంతా రాణించలేకపోయారు. టీమిండియా బౌలర్లలో ఆఫ్ స్పిన్నర్ స్నేహ్ రాణా 3 వికెట్లు పడగొట్టింది. దీప్తి శర్మ 2 వికెట్లు, నల్లపురెడ్డి చరణి 2 వికెట్లు, అరుంధతి ఒక వికెట్ తీశారు.

**తమ మ్యాజిక్ ను ప్రదర్శించిన భారత స్పిన్నర్లు**

భారత బౌలర్లు పరిస్థితులను పూర్తిగా ఉపయోగించుకున్నారు. శ్రీలంక బ్యాట్స్‌మెన్‌ను ఇక్కడి ఆర్.ప్రేమదాస స్టేడియంలో స్థిరపడనివ్వలేదు. 20 ఏళ్ల శ్రీచరణి తన తొలి మ్యాచ్ లోనే ఆకట్టుకుంది. తన ఎనిమిది ఓవర్లలో కేవలం 26 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టింది. మీడియం పేస్ బౌలర్ కశ్వీ సుదేశ్ గౌతమ్‌కి కూడా ఇది తొలి అంతర్జాతీయ మ్యాచ్. ఆమె ఒక్క వికెట్ కూడా తీయలేకపోయినప్పటికీ, ఆమె ఆర్థికంగా బౌలింగ్ చేసింది, ఎనిమిది ఓవర్లలో 28 పరుగులు ఇచ్చింది.



చైతన్య రథం సినిమా

సోమవారం 28 ఏప్రిల్ 2025








# సూర్యకు జోడిగా పూజా హెగ్డే

బుట్టబొమ్మ పూజ హెగ్డేకి టైమ్ స్టార్ట్ అయినట్లే కనిపిస్తుంది. నిన్నమొన్నటివరకు సౌత్ అవకాశాలు లేని పూజ హెగ్డే మరోనాలుగు రోజుల్లో కోలీవుడ్ స్టార్ హీరో సూర్యతో కలిసి రెట్రో మూవీతో ఆడియన్స్ ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో వింటేజ్ లుక్‌లో శారీతో కనిపించనున్న పూజ హెగ్డే ఆ సినిమా ప్రమోషన్స్ లోను అంతే చక్కటి శారీ షో చేసింది.

బుట్టబొమ్మ మాదిరి వింటేజ్ లుక్‌లో కనబడిన పూజ హెగ్డే హైదరాబాద్ లో జరిగిన రెట్రో ఈవెంట్ లో మిస్ అయ్యింది. రెట్రో ప్రమోషన్స్ పుణ్యమా అని పూజ హెగ్డే సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోస్ వదులుతూ ఎక్కడలేని హడావిడి చేస్తుంది. దానితో పాటుగా తమిళనాట విజయ్ చిత్రంలోనూ నటిస్తున్న పూజ హెగ్డే చాలా కాలం తర్వాత తెలుగు ప్రాజెక్ట్ కి సైన్ చేసినట్లుగా రెట్రో ప్రమోషన్స్ లో రివీల్ చేసింది.

రెట్రో చిత్రం కాస్త హిట్ అయినా పూజ హెగ్డే బయటపడిపోతుంది. మళ్లీ అమ్మడు టైమ్ స్టార్ట్ అవుతుంది. రెట్రో టాక్ అటు ఇటు అయితే పూజ హెగ్డే మళ్లీ ఇబ్బంది పడాల్సి వస్తుంది.

## బ్లో అప్

సందీపా ధర్





# 'అఖండ 2' జార్జియా షెడ్యూల్‌లో కొత్త పాత్ర

నటసింహం బాలయ్య – బోయపాటి శ్రీను కాంబినేషన్లో వచ్చిన 'అఖండ' చిత్రం అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో, 'అఖండ 2 – తాండవం' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఐతే, ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా ఈ సినిమాకు సంబంధించి ఓ కీలక షెడ్యూల్‌ను త్వరలోనే జార్జియాలో చిత్రీకరించేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. అయితే, ఈ షెడ్యూల్ గురించి ఒక ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వినిపిస్తోంది. ఓ బాలీవుడ్ నటుడు ఈ షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తోంది. ఆ నటుడు సన్నీ డియోల్ అని రూమర్. ఈ సినిమా సెకండ్ హాఫ్‌లో వచ్చే సన్నీ డియోల్ క్యారెక్టర్ ద్వారా.. ఈ సినిమా క్లైమాక్స్‌లో ఓ భారీ ట్విస్ట్ రివీల్ అవుతుందట.

ఈ ట్విస్ట్ ' అఖండ 3' కి లీడ్ అవుతుందని తెలుస్తోంది. మరీ ఈ వార్తలో ఎంత వాస్తవం ఉందో తెలియదు గానీ, ఈ వార్త మాత్రం బాలయ్య ఫ్యాన్స్ కి ఫుల్ కిక్ ను ఇస్తోంది. కాగా ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. బోయపాటి శ్రీను – బాలయ్య కాంబినేషన్ లో హ్యాట్రిక్ విజయాలు నమోదయ్యాయి. దీంతో 'అఖండ 2 – తాండవం' పై రెట్టింపు అంచనాలు ఉన్నాయి.

# ఎన్టీఆర్ 'దేవర-2' విఎఫ్ఎక్స్ పనులు మొదలు !

ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ పై దండయాత్ర చేసింది. రీసెంట్ గా జపాన్ లో కూడా ఈ సినిమాకి భారీ ఆదరణ దక్కింది. పైగా ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు మాత్రం భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ సీక్వెల్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఐతే, తాజాగా 'దేవర పార్ట్–2' స్క్రిప్ట్ పై లేటెస్ట్ అప్ డేట్ వినిపిస్తోంది. ఇప్పటికే, కొరటాల శివ స్క్రిప్ట్ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విఎఫ్ఎక్స్ పనులు మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా విఎఫ్ఎక్స్ పనులను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్ తో వర్క్ చేస్తారట.

పాన్ ఇండియా వైడ్ గా కొన్ని కొత్త ఎలిమెంట్స్‌ను యాడ్ చేస్తారని తెలుస్తోంది. కాగా ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇక ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్ అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు.



# బుక్ మై షోలో 'రెట్రో' దూకుడు



తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రెట్రో' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు కార్తిక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తుండటంతో ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

అయితే, ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో మంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేయడంతో ఈ సినిమాను చూసేందుకు వారు ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ సినిమా కోసం బుక్ మై షోలో ఏకంగా 200%ఖ% కి పైగా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు ఆడియెన్స్. దీంతో ఈ సినిమాను చూసేందుకు జనం ఎంత ఆసక్తిగా ఉన్నారో అర్థం అవుతుంది.

ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



# డ్రాగన్ భారీ సెట్‌లో.. భారీ ఏర్పాట్లు

ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న 'డ్రాగన్' సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కాగా ఈ సినిమా షూటింగ్ కోసం కర్ణాటకలోని కుంటా సమీపంలో ఓ భారీ సెట్ ను నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ సెట్ లో ఒక పెద్ద హెలికాప్టర్, ఇళ్ళు, రైల్వే ట్రాక్‌లు, భారీ తుపాకులు, ట్యాంకర్లను సైతం ఏర్పాటు చేశారు. మొత్తానికి ఈ సెట్ ను చూస్తుంటే సినిమా గ్రాండియర్ గా ఉండబోతుంది అని స్పష్టం అవుతుంది.

అన్నట్టు ఈ సినిమా షూటింగ్ ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నిరాటంకంగా జరుగుతోందట. ఇక ఈ మూవీ టైటిల్ 'డ్రాగన్' అని ప్రచారంలో ఉంది.

ఐతే, 'డ్రాగన్' సినిమాని ఎన్టీఆర్ కెరీర్ లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, ఈ సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందని అంచనాలు ఉన్నాయి.

మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 వేసవిలో పాన్ ఇండియా వైడ్ గా విడుదల చేయాలని భావిస్తున్నారు.